నవతెలంగాణ

మహబూబ్‌నగర్

శుక్రవారం | మార్చి 08, 2024 | www.navatelangana.com

ఉత్తమ మహిళ ఉద్యోగిగా విశ్లవత్ విజయ్ కుమారి ఎంపిక

నవతెలంగాణ- బాలానగర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా లో ఉత్తమ మహిళ ఉద్యోగిగా విశ్లవత్ విజయ్ కుమారి ఎంపికైయ్యారు. బాలా నగర్ మండల పంచా యతీ ఆఫీసర్ విశ్లవత్ విజయ్ కుమారి కి బాలానగర్ శ్రీ శరత్ చంద్ర బాబు ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మాని ంచారు. ఈ సెలబ్రేషన్‌లో గౌరవ ఏపిపో సూప ండెంట్, పంచాయతీ కార్యదర్శులు ఆంజనేయులు, నరేష్ ,బాసు రాథోడ్, వినయ్ గౌడ్, దశరథ్,లోక్నాథ్,అనిల్ కళ్యాణి ,జ్యోతి,అనిత పుష్పలత,విజయలక్ష్మి మిగతా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అధికారులందరూ పాల్గొన్నారు.

మహిళా అధ్యాపకులకు ఘనంగా సత్కారం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి డిగ్రీ పీజీ కళా శాలలో గురువారం మహిళా అధ్యాపకులకు ఘనంగా సత్కరించినట్లు కళాశాల అకాడమీకి డైరెక్టర్ రజినీకాంత్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహి ంచిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొండ స్వామి మాట్లాడుతూ మహిళల యొక్క గొప్పతనం వివరించారు. సాధిస్తున్న విజయాలు సాధిం చవ లసిన అంశాలను క్లుప్తంగా వివరించారు. అనం తరం మహిళ అధ్యాపకులను ఆధ్యాపకేతరులను శాలువలతో ఘనంగా సత్కరించారు.

విద్యార్థులు తయారు చేసిన రోబోలు 'అద్భుతం'

- జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్
- భవిష్య త్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ దే
- పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రెయిన్ బో ఉన్నత పాటశాల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రోబోలు అద్భుతంగా ఉన్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రెయిన్ బో ఉన్నత పాఠశాల లో ఒక్కరోజు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సాంకేతిక విద్య సహకారంతోవిద్యార్థులు రూపొం దించిన రోబోల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రోబోల పని చేసే విధానం, తిలకించి విద్యార్థులతో ఎలా రూపొంది ంచారు. ఎలా పనిచేస్తాయి అనే విషయాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభం జూన్ లో రోబోటిక్ ల్యాబ్ ను ప్రారంభించి అతి తక్కువ సమయంలో మూడవ తరగతి విద్యార్థుల నుండి సాంకేతిక విద్యను అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల రూపొందించిన పిజ్జా డెలివరీ సెల్ఫ్ డ్రైవింగ్ వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వంటివి బాగా ఉన్నాయన్నారు. విద్యార్థులు స్వయంగా వాటి యొక్క పని విధానాన్ని వివరించడం చూస్తుంటే ప్రాథమిక దశలోనే విద్యార్థులకు సాంకేతిక విద్య అందిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చని అర్థం అవుతుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు అంతా సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించి పరికరాలు యంత్రాలే మానవాళిని నడిపిస్తాయని తెలిపారు.పాఠశాలలోని మొత్తం విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకించి అనేక విషయాలు తెలుసుకొని వారి చదువులకు ఉపయోగపడతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మమత ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప తహసీల్దార్‌కు ఘన సన్మానం



బాలానగర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం బాలా నగర్ మండల మహిళా సమాఖ్య భవనంలో నాబార్డ్ ఏజీఎం షణ్ముఖ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు.. బాలానగర్ మండల మహిళా సమా ఖ్య కార్యాలయంలో ఉప తహసీల్దార్ లిఖి తారెడ్డిమాట్లాడుతూ మహిళలు తాను చేస్తున్న వృత్తిని తాను వృత్తి నియోగంగా నిలుపు కోవాలని ఆమె కోరారు.ఏపీవో రాజేశ్వరి,మండల అభివృద్ధి అధికారి శరత్ చంద్రబాబు,ఏపిఎం నాగరాజు.,ఏపీవో రాజశేఖరరడ్డి. మహిళలు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల కోసం సెంట్రల్ ఆర్మీ

నవతెలంగాణ - మహబూబ్ నగర్



రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా జిల్లాకు సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్స్ వచ్చినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. గురువారం జిల్లాకు ఐటిబిపి కి చెందిన సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్స్ తో సమావేశమయ్యారు.ఈ సదర్భ ంగా జిల్లా ఎస్పీ ఈసిఐ గైడ్లైన్స్ ప్రకారం వారు చేయవలసిన విధులను వివరి ంచారు. అలాగే జిల్లా ప్రజలకు మెరుగైన పోలీస్ విధులను అందిస్తామని , శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిత్యం ప్రజల వెన్నంటి ఉన్నారని నమ్మకం కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలు ఎలాంటి సమ స్యలు ఎదురైనా, శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడినా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శాంతి భద్రతలకు ఎక్కడ విఘాతం కలిగినా ప్రజలలో భరోసా, ధైర్యం కల్పించడం లక్ష్యంగా విధులు నిర్వహిస్తామని చెప్పారు.కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్ మరియు ఐటిబిపి డిప్యూటీ కమాండెంట్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



హన్వాడలో..

జిల్లా కేంద్రం వెంకటేశ్వర కాలనీలోగల డ్యూరోకిడ్స్ స్కూల్లో గురు వారం స్వయం పరిపాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ఈసందర్భంగా చిన్నా రులు ఉపా ధ్యాయులుగా మారి తోటి విద్యా ర్థులకు చక్కగా పాఠాలు బోధిం చారు. డీఈఓగా జెడన్, కరస్పాండెంట్ గా శామ్యూల్ పాల్, ప్రిన్సిపాల్ గా లిప్సిక, ఉపాధ్యాయులుగా దేవాన్ష్ ఆదిత్య, దేవాన్షి, తనిష్క, వేదాన్షి నైమిష ఆద్యులు, అసిస్టెంట్ గా విలియమ్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టైటస్ రాజేందర్, ప్రిన్సిపాల్ శ్రీగౌరి, ఉపాధ్యాయులు హుమేరా, లలిత, శిరీష, సంధ్య, అలివేలు, ఉష, భార్గవి, పాల్గొన్నారు.

హన్వాడ : మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహి ంచారు విద్యార్థులు ఉపాధ్యాయులు గా వారి బాధ్యతలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ వసంత శ్రీనివాసులు ఎస్ఎంసి చైర్మన్ జోగు వాసు హాజరయ్యారు అనంతరం పాఠశాల యాజమాన్య కమిటీ వారికి సాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు.

కొత్వాల్ ఉన్నత పదవులు అధిరోహించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ -మహబూబ్ నగర్

ఒబేదుల్లా కొత్వాల్ ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. హజ్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా గురువారం తన పదవీబాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఒబేదుల్లా కొత్వాల్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు డా. చల్లా వంశీచంద్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మహబూబ్ నగర్ మున్సిఫల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మెన్ షబ్బీర్ అహ్మద్ అలి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, అవేజ్, బండ సునీల్,ఇమ్రాన్, సల్మాన్, ఫైసల్, తాహెర్, జి చంద్రశేఖర్, ప్రశాంత్, సుజయ్ పాల్గొన్నారు.

బాలానగర్ : ఉబెదుల్లా కొత్వాల్ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్‌గా గురువారం హైదరాబాదులో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఓ బి సిచైర్మన్ తిరుపతి ,సీనియర్ కాంగ్రెస్ నేత నందీశ్వర,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాసు యాదవ్, రాజాపుర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ ,భాస్కర్ గౌడ్,శివ యాదవ్ ఉన్నారు.

మహిళలకు రక్షణ కావాలి

- ఉద్యమాల ద్వారానే హక్కుల సాధన
- మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి
- అంతర్జాతీయ దినోత్సవం సందర్బంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం



ప్రతియేటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మహిళల హక్కుల గురించి మాట్లాడుతారు. ఆతర్వాత మహిళల హత్యలు,వేదింపులు, వివక్ష తదితర అంశాల విషయంలో ఎవరూ...మాట్లాడరు. మహిళా సాధికారత సమానత్వం సమాజిక మార్పు తదితర అంశాలను పేపరులో తప్ప ఆచరణలో అమలు కావడం లేదు. సమాజంలో సగం బాగం ఉండి పురుషులతో సమానంగా అన్ని రంగాలలో బయంకరమైన లోయలలో కార్మికులుగా ఆకాశంలో విమానాలు నడిపే పైలట్‌గా ఎంత ఎత్తుకు ఎదిగినా... స్త్రీలు పురుషుల చేత వివక్షకు గురికాబడుతూనే ఉంది. అందుకే నారీ లోకం నడుం బిగించి తమపై జరుగు తున్న దాడులు, వివక్ష తధితర అంశాలపై ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పలువురు మహిళా నాయకురాళ్లు, ఉపాధ్యాయులు తెలిపారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకుందాం



అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మనకు సంక్రమంచిన హక్కులను కాపాడుకుందాం. ముఖ్యంగా మహిళలపై అనేక ఆంక్షలు పెడు తున్నారు. కట్టు బొట్టు,తదితర అనేక అంశాలపై కట్టడి చేసే విధంగా వ్యవహరిస్తున్నారు. చైతన్యంగా మహిళా జర్నలిస్టులపై సైతం దాడులు చేస్తున్నారు. వివక్ష కానరాని విధంగా ఉంది.లైంగిక వేధింపులను అరికట్టాలి.ఉపాధి అవకాశాలు కల్పించాలి. శ్రమ దోపిడిని ఆపేయాలి. సమాన పనికి సమాన వేతనం అందజేయాలి. ముఖ్యంగా రక్షణ కల్పించాలి. ఆత్మస్థైర్యం కల్గించేలా సెమినార్లు పెట్టి చైతన్యం కల్గించాలి. వ్యవస్థ మార్పుకోసం మహిళలు నడుంబిగించాలి.

గీత ఐద్వా రాష్ట్ర నాయకురాలు,నాగర్‌కర్నూల్

మహిళాసాధికారిత అమలుచేయాలి



మహిళా సాధికారిత అమలు కావాలి. ఆదిశగా పాలక వర్గాలు పనిచేయాలి. వీరికోసం ప్రత్యేక గ్రాంటును ఏర్పాటు చేయాలి. ఇట్టి డబ్బులు వారి శ్రేయస్సుకోసం ఖర్చు చేయాలి. చట్టాలు బలవంతులకు చుట్టాలుగా మారతున్నాయి. ఇటవంటివి ప్రజాస్వామ్యంలో అనారోగ్యదాయకం. దాడులు మానసికంగా హింస స్తున్నారు. ఏ స్థాయి మహిళా ఉద్యోగి అయినా వివక్షకు గురి అవుతున్నారు. మహిళలకు పని ప్రదేశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా విశ్రాంతి, బోజన శాల, టాయిలెట్స్ వంటివి ఏర్పాటు చేసి వారి ఆత్మగౌరవాన్ని కాపాడాలి.

జి. జ్యోతి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, ఆకునెల్లికుదురు

మహిళలకు రక్షణ కావాలి



మహిళలు లేని రంగం లేదు. వారు చేయని విధులు లేవు. శారీరకంగా ఉన్న బలహీనతలను దృష్టిలో ఉంచుకొని పురుషులు మహిళలను వంచన చేస్తున్నారు. పురుషులలో కొందరు క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. పురుషుల్లో మార్పు రావాలి. ఇంటి పని వంట పని అన్ని చేసి పురుషుల విధుల్లో సైతం భాగస్వామ్యం అయ్యే స్త్రీలపై వివక్ష చూపడం సరికాదు. మనది సాంప్రదాయ దేశం. గతంలో స్త్రీలకు మంచి గౌరవం ఉండేది.ఇప్పుడా పరిస్థితులు లేవు. అడుగడుగునా వంచనకు గురైతున్నారు.

స్వర్ణ సుధాకర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ మహబూబ్‌నగర్

మహిళలు చైతన్యవంతంగా ఉండాలి



ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే వారికి రక్షణ ఉండాలి. అవకాశాలు ఇస్తే.. పురుశుతో సమా నంగా ఉన్నత శిఖరాలు అదిరోహిస్తారు. ముఖ్యంగా వీరిని కట్టడి చేసి పురోగతి లేకుండా పరిమితం చేయవద్దు. ప్రభుత్వ మహిళా చట్టాలు పటిష్టంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి.

మానస బాసిరెడ్డి,
కొనగట్టుపల్లి గ్రామ సర్పంచు,
రాష్ట్రపతి అవార్డు గ్రహీత
మహబూబ్‌నగర్ జిల్లా

ఆర్థిక స్వతంత్ర్యం రావాలి



ఆర్థిక స్వాతంత్ర్యం లేకుండా ఎటువంటి ప్రయోజనాలు ఉన్నా. ప్రయోజనం లేదు. మన దేశంలో మహిళలపై చిన్న చూపు ఉంది. చిన్నా రులను సైతం చిద్రం చేస్తున్నారు.మహిళల కోసం అనేక చట్టాలు ఉన్నాయి. వాటిని పటిష్టంగా అమలు చేసే యంత్రాంగం లేదు. యంత్రాంగం ఉన్నా...అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదు. ముఖ్యంగా మహిళలకు ప్రతి రంగంలో 30 శాతం రిజర్వేషను అమలు చేయాలి. కొంత మేరకు అమలు లో ఉంది. అయినా. ప్రతి ప్రభుత్వ శాఖల్లో అమలు చేస్తేనే ఉపయోగం.

స్వర్ణలత, విశ్రాంతి ఉద్యోగి మహబూబ్‌నగర్

మహిళలకు కేంద్రం పెద్దపీట



కేంద్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోంది. ముఖ్యంగా ఎంపి, ఎమ్మెల్యేల పదవులకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం మహిళా బిల్లు కోసం తెచ్చాం. ముఖ్యంగా గ్యాస్, ముద్ర రుణాలు, ప్రతి కుటుంభానికి ఐదు కిలోల బియ్యం ఉచితం గా అందజేస్తున్నాం. మరుగుదొడ్ల నిర్మాణం, మహిళా సంఘాలకు పావుల వడ్డీకే రుణాలు ఇస్తున్నాము. విశ్వకర్మ పథకం కింద మహిళలు లబ్ధిపొందుతున్నారు. మహిళలు స్వతంత్ర్యంగా ఉండాలని కోరుకుంటున్నాం. సైనిక యుద్ధ విమా నాలలో సైతం మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నాం.రాష్ట్రపతి, ఆర్థిక శాఖ మంత్రి గా మహిళలే ఉన్నారు. కేంద్ర కేబినెట్‌లో 11 మంది మహిళలు ఉన్నారు.

డీకే అరుణ,బీజేపీ జాతీయ అధ్యక్షురాలు

మహిళలకు 33శాతం రిజర్వేషన్ కేటాయించాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించాలని పలువురు మహిళా సంఘం నాయకురాలు డిమాండ్ చేశారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవం ఎస్ఎఫ్ఐ,సీఐటీయూ,ఐద్వా, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి పద్మ అన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఉపన్యాసకురాలు బండారి.సునీత హాజరై మాట్లాడుతూ, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. అనంతరం సీఐటీయూ సీనియర్ నాయకుడు కిల్లె గోపాల్ మాట్లాడుతూ బీజేపీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దామన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకోవాలన్నారు.అంతేకాకుండా మోడీ పాలనలో మహిళలు, పిల్లలపై అత్యాచారాలు హింస పెరిగాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురుమూర్తి.నాయకులు చంద్రకాంత్.రాజుకుమర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్,అధ్యక్షుడు భరత్.నాయకులు రమాదేవి.రాధిక, నాయకులు భాను ప్రసాద్. ఐద్వా నాయకులు పద్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు కాగితాలకే పరిమితం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. రాములు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుకే తెచ్చి బీజేపీ ప్రభుత్వం అమలు చేయ కుండా కాగితాలకే పరిమితం చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. రాములు విమర్శి ంచారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పద్మ ఆధ్యక్షతన సమావేశం జరిగింది.ఈసందర్భ ంగా ఆయన మటా డుతూ వంట, ఇంటిపనితో పాటు పిల్లలు కనే యాంత్రాలు గానే మహిళలను చూస్తున్నారు తప్ప ఏనాడు ఆత్మగౌరవంతో చూడ లేదన్నారు. దేశంలో అతిపెద్ద ప్రాధాన్యత రంగమైన ,వ్యవసాయంలో గాని నూటికి 70 శాతం మహిళలే పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ రంగంలో తప్ప ఏరంగంలోనూ... స్త్రీలకు సమా పనికి సమాన వేతనం ఇవ్వ డం లేదన్నారు. మహిళలను ప్రోత్సహిస్తే... పురుషులతో సమానంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. బూర్జువా పాలనలో పురుషులతో పాట స్త్రీలు సైతం శ్రమ దోపిడికి గురౌతున్నారని ఆయన తెలిపారు. ఆర్ఎస్ఎస్ భావ జాలం కల్గి మోడి ఇప్పటికీ మను ధర్మశాస్త్రం ప్రకారం స్త్రీలు నడుచు కోవాలని చెప్పడం దారుణన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుకే తెచ్చి అమలు చేయకుండా కాగితాలకే పరిమితం చేశారని విమర్శించారు.

మతోన్మాద బీజేపీ దేశానికి అత్యంత ప్రమాదం

సీడబ్ల్యుసీ నేత. డాక్టర్ వంశీ చందర్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఫాసిస్టు బీజేపీ పాలన దేశానికి అత్యంత ప్రమాదకరమని సిడబ్ల్యుసి నేత మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆల్మాస్ ఫంక్షన్ హాల్ లో భారత కమ్యూనిస్టు పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం సీపీఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఇండియా కూటమిలో భాగమైన మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి కి సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.సీపీఐ ముఖ్య కార్యకర్తల సమా వేశంలో పాల్గొన్న సీడబ్ల్యుసి నేత కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కమ్యూనిస్టు పార్టీ ఉక్కు క్రమశిక్షణ నేను చిన్నప్పటి నుంచి అలవర్చుకున్నందునే కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థాయి పదవులు అవరోదించగలిగానని అన్నారు. సిపిఐ నిరంతరం ప్రజల పక్షాన కార్మిక వర్గ పక్షాన నిస్వార్థంగా అనేక త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర కలిగిన ఎర్రజెండా శ్రేణులు తలుచుకుంటే తను భారీ మెజార్టీతో గెలవడం పెద్ద లెక్కేమి కాదన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ మాట్లాడుతూ దేశంలో ఇండియా కూటమితోనే దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. మోడీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేందుకు నీచమైన రాజకీయాలకు దిగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇండియా కూటమిని బలపరిచి అత్యధిక భారీ మెజార్టీతో సిపిఐ కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కే.విజయరాములు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, నారాయణపేట జిల్లా కార్యదర్శి సిహెచ్ కొండన్న, వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు ఇందనూరు బషీర్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పరమేష్ గౌడ్, షాద్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పర్వతాలు, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ,సిపిఐ మహబూబ్నగర్ నియోజకవర్గ కార్యదర్శి పి.సురేష్, వివిధ జిల్లాల జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అల్వాల్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ కార్య దర్శి అబ్రహం దేవరకద్ర నియోజకవర్గ కార్య దర్శి అమర జ్యోతి, నారాయణపేట నియోజకవర్గం కార్యదర్శి వెంకటేష్ లతోపాటు సిపిఐ నాయకులు డి రాము బిఆర్ విల్సన్ శంకర్ నాయక్ రాబర్ట్ భాస్కర్ , నరసింహ శెట్టి ప్రజానాట్య మండలి కళాకారులు సంతోష్ పద్మావతి శ్యాంసుందర్ ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

తక్షణం మధ్యంతర భృతి పెంచండి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు. షేక్ ఫరూక్ హుస్సేన్ నాయకత్వంలో గురువారం హైదరాబాద్లో పిఆర్‌సి కమిషన్ చైర్మన్ శివ శంకర్ కు బి ఆర్ కే భవన్ లో కలిసి డిమాండ్ తో కూడిన వినతి పత్రం అందజేశారు.వాటిలో ప్రధానంగా మధ్యంతర భృతి25శాతం తక్షణం పెంచే విధంగా ప్రభుత్వానికి తగు సూచనలు చేస్తూ వెంటనే రిపోర్టు అందజేయాలని కోరారు. వాటితో పాటు ఈ కుబేర్ వ్యవస్థను రద్దు పరిచి. ఉద్యోగ ఉపాధ్యాయుల. సప్లమెంటరీ బిల్లులన్నీ. ట్రెజరీ ద్వారానే చెల్లింపులు చేయాలన్నారు. సీపీఎస్ ను రద్దు పరచాలని గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ఉద్యోగ ఉపాధ్యాయులకు. మెరుగైన అదనపుఅలవెన్స్ అందజేయాలని, ఆరోగ్య కార్డులను ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ఈ బృందంలో. ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ , ఆల్ మేవా పెన్షనర్ యూనిట్ రాష్ట్ర అధ్యక్షులు. జావేద్ అహ్మద్. ప్రధాన కార్యదర్శి తఖిఉద్దీన్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



మహమ్మదాబాద్ : నేడు అంత ర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరిం చుకొని గురు వారం మండల పరిధిలోని గాది ర్యాల్ గ్రామంలో మహిళలు మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో ఎంపిటిసి కోట్ల రాములమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి హాజీ, గ్రామస్తులు లక్ష్మి కాంత్ రెడ్డి, భీమయ్య, శీలం లక్ష్మి, నీరటి లక్ష్మి, పొగాకు వెంకటమ్మ,కే హెచ్ నిర్మల, బుగ్గమ్మవిజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చోటా భాయ్ కి ఓటేస్తే బడా బాయే పీఎం

మహబూబ్ నగర్ : రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరూ రాష్ట్రాన్ని ఏలుతున్న చోటా బాయికి ఓటేస్తే మరోసారి దేశానికి బడాబాయి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని తెలంగాణ రాష్ట్ర మాజీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఆరోపించారు. గురువారం స్థానిక ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని మైనార్టీల నాయకుల మీటింగ్ నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాన్ని సృష్టించి సాధ్యం కానీ హామీలంతో ప్రజలను మోసం చేసి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇప్పటి వరకు 90 రోజుల పాలన పూర్తయిన ఒక్క కొత్త పథకం నుండి ఏ ఒక్క ప్రజలకు ప్రయోజనం చేకూరలేదని అన్నారు.ఆదిలాబాద్ సభలో నరేంద్ర మోడీకి స్వాగతం బలికి సభలో మా పెద్దన్న అంటూ ఇతవు పలికి మైనార్టీల నుంచి వ్యతిరేకత రావడంతో మహబూబ్‌నగర్ సభలో నరేంద్ర మోడీని విమర్శించడం చూస్తే ఊసరవెల్లి వేషాలు వేయడంలో రేవంత్ రెడ్డి దిట్ట అని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మద్దూర్ సలీం, మహమ్మద్, మోసిన్, అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి గండిడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలి

నవతెలంగాణ- మహమ్మదాబాద్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్య నాయక్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉమ్మడి గండిడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలుపు తామని సీఎం రేవంత్ రెడ్డి పరిగి బహిరంగ సభలో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు అయినా ఎందుకు వికారాబాద్ జిల్లాలో కలపలేదని వారు ప్రశ్నించారు... అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ నెలలోనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని ఇప్పటికి మూడు నెలలు అయినా రుణమాఫీ ఎందుకు చేయలేదని వారు విమర్శించారు. రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రైతులకు రైతుబంధు సకాలంలో వేసి రైతులని ఆదుకున్న ఘనత కేసిఆర్ కు దక్కిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాటలు తప్ప ఇచ్చిన హామీలు అమలు పరచడంలో పూర్తీ విఫలమైందన్నారు. ఉమ్మడి గండిడ్ మండలంలో కొందరు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అనడం తప్పు పట్టారు... బిఆర్ఎస్ పార్టీని వదలడానికి ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరని తెలిపారు...ఇదంతా కాంగ్రెస్ పార్టీ వారు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఉమ్మడి గండిడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలుపుతానని పరిగి సభలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని సీఎం దృష్టికి తీసుకుపోవడంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారు అని అన్నారు.వికారాబాద్ జిల్లాలో కలపాలని ఇప్పటికైనా ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకుపోయి ఉమ్మడి గండిడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పెరికిటి వెంకట్రాంరెడ్డి, రాజేశ్వర్,అంజిలయ్య,కిరణ్ కుమార్ రెడ్డి,నాయకులు కేశవులు అశోక్ రెడ్డి, జంగాల వెంకటయ్య, శ్రీకాంత్ రెడ్డి,రామచంద్రారెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

గాంధీచౌక్ లో మరుగుదొడ్లు నిర్మించాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలో గాంధీచౌక్ లో మరుగుదొడ్లు నిర్మించాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ గురువారం మున్సిపల్ కమిషనర్ పూర్ణ చంద్రరావుకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ జరగకముందు గాంధీ చౌక్ లో మరుగుదొడ్లు ఉండేవని రోడ్డు విస్తరణ తర్వాత వాటిని తొలగించారని దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని జిల్లా కేంద్రానికి పలు ప్రాంతాల నుండి ఎంతోమంది వస్తారని మరుగుదొడ్లు మూత్రశాలలు లేక ప్రజలు నానా విధాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ముఖ్యంగా మహిళలు మూత్రశాలలకు ఇబ్బందులకు గురవుతున్నారని కావున వెంటనే మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం చేసి వెంటనే పనులను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు

ప్రభుత్వ ఆసుపత్రికి 30 యూనిట్ల రక్తదానం

నవతెలంగాణ- వనపర్తి



సాగర్ స్నేక్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి 30 యూనిట్ల రక్తాన్ని గురువారం దానం చేశారు. వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రి లో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని డాక్టర్. చైతన్య గౌడ్ సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షులు చీర్ల .కృష్ణ సాగర్‌కు తెలిపారు. ఈ విషయంపై తక్షణమే స్పందించిన సాగర్ స్నేక్ సొసైటీ సభ్యులను, స్నేహితుల ద్వారా,రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 30 యూనిట్ల రక్తాన్ని సేకరించి బ్లడ్ బ్యాంకు కు అప్పగించారు. మానవత్వం చాటిన మానవతా వాది కృష్ణ సాగర్ ను డి ఎం హెచ్ ఓ జయచంద్ర, ప్రముఖ న్యాయవాది అర.హేమ వర్ధన్ రెడ్డి, ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్, గోనూర్ యాదగిరి, స్నేహితులు కృష్ణ సాగర్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుమార్, గోపాల్, సాయి, దేవేందర్, ప్రభాస్ పాల్గొన్నారు.

నాగవరం పీఏసీఎస్‌లో వీగిపోయిన అవిశ్వాసం

నవతెలంగాణ- వనపర్తి

జిల్లా కేంద్రంలోని నాగవరం పీఏసీఎస్ పాలకవర్గంపై అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. గురువారం అవిశ్వాస తీర్మానంపై ప్రత్యేక సమావేశం ఉండగ సంబంధిత అధికారులు మాత్రమే హాజరైయ్యారు. మిగతా డైరెక్టర్లు ఎవ్వరూ సమావేశానికి హాజరుకాకపోవడంతో అవిశ్వాస వీగిపోయిన్నట్లు డీసీఓ రఘునందరావు తెలిపారు. అయితే పాలకవర్గం యదావిధిగా కొనసాగనుంది. కాగా గతనెల నాగవరం పీఏసీఎస్ లో అవిశ్వాసంపై డైరెక్టర్లతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్ లకు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించాలి

నవతెలంగాణ -మదనాపురం



మహిళలకు అన్ని రంగాల్లో ప్రభుత్వాలు సమాన హక్కులు కల్పించాలని సునిత అన్నారు. మాటలకు పరిమితం అవుతున్న ప్రభుత్వాలు ఆచరణలో చూపడం లేదు. రిజర్వేషన్లు అమలు లేవు.ప్రతిరోజు అనేక వేధిం పులు జరుగు తున్నాయి. సమాన హక్కులు కల్పించడంలో పూర్తిగా వివక్షత చూపిస్తున్నా యన్నారు. .ఆడ వాళ్లకు భద్రత కల్పిస్తూ సమాన హక్కులను ప్రభుత్వాలు కల్పించాలి.

రాష్ట్ర మైనార్టీ చైర్మన్ కు సన్మానం



నవతెలంగాణ - ఆత్మకూర్

హైదరాబాదులోని వర్క్స్ బోర్డ్ కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మహబూబ్‌నగర్ కు చెందిన ఓబేదుల్లా కోత్వాల్ ను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటి కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వెంకటేష్, మక్తల్ మైనార్టీ నాయకులు నూరుద్దీన్ ,సాదిక్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు రఫీక్ ,తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న పలు కార్పొరేషన్ చైర్మన్ లను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనల్స్ కార్పొరేషన్ ఉబేదుల్లా కొత్వాల్ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలంగాణ రాష్ట్ర వక్స్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ ని కలిసి వారిని సన్మానించి సందర్భంగా వారు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి పలు కార్పొరేషన్ అభివృద్ధికి నేర్చుకోలేకపోవడం చాలా దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ అపార అనుభవం కలిగినటువంటి సీనియర్స్ ను కార్పొరేషన్ చైర్మన్లుగా నియామకం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వారు అభినందనలు తెలిపారు

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

పాన్‌గల్ : పాన్గల్ మండలం రేమోద్దుల గ్రామంలో న్యూ విజన్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా నిర్వహి ంచారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం భాస్కర్ ఎన్ ఆంజనేయులు కరెస్పాండెంట్ గా బాధితులు నిర్వహించారు.

మదనాపురం : మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ భారతి ట్యాలెంట్ స్కూల్ లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజామైనద్దిన్ ,ఉపాధ్యాయసిబ్బంది రజియా బేగం,మమత,సత్యావతి,సబిత ఉన్నారు.

వీపనగండ్ల : మండల పరిధిలోని బొల్లారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, గోవర్ధన్, శివుడు, జయమ్మ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికి కేంద్రం నిధులు పెంచాలి...

ఆత్మకూర్ : అమరచింత మండల పరిధిలోని రామిరెడ్డి పల్లె గ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు .అజయ్ మండల అధ్యక్షులు %ఖ%.శంకర్ లు డిమాండ్. గురువారం నాడు అమరచింత మండల పరిధిలోని పామి రెడ్డి పల్లెలో ఉపాధి కూలీలతో వారు మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా ఉపాధి హామీకి కేవలం 66 వెల కోట్ల నామమాత్రం బడ్జెట్ ఏమాత్రం



కూలీల పొట్ట నింపదని వారు విమర్శించారు. కనీసం ఏడాదికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ పెట్టాలని డిమాండ్ చేశారు. వేసవికాలం కరవుదుష్ట ఎటువంటి పనులు నడవవని గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పేదల కడుపు నింపుతున్నదని అటువంటి ఉపాధికి తూట్లు పొడిచే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం పథకాన్ని నీరుగార్చె విధంగా ఉన్న చర్యలకు సస్తిఫలకాలని కోరారు. రోజు కనీసకూలి 272ప్రభుత్వం నిర్ణయించిందని రోజుకు 600/- ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో రాజు ,సువమ్మా,.జానకమ్మ ,రాములు, రఘు, సంజీవులు, కురుమన్న ,తదితరులు పాల్గొన్నారు.

పానగల్ : ఉపాధి కూలీలకు రోజువారి కూలి 800 చెల్లించాలని, కొలతలు లేకుండా పని కల్పించాలని వ్యకస మేకల ఆంజనేయులు అన్నారు. గురు వారం పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని అమ్ములు చేయ డంలోప్రభుత్వం విఫలం అయిందన్నారు వంద రోజుల నుండి 200 రోజులు వరకు పనిఇప్పించాలని కొలతలు లేకుండా ప్రతికూలికి 800 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తులసీ రామ్, బాబు నాయక్, లక్ష్మణ్, ఐద్వామహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయురాలకు సన్మానం

నవతెలంగాణ పెబ్బేరు



అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులను మండల విద్యాధికారి జయరాములు సన్మాని ంచారు. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగాపూర్ యందు పెబ్బేరు శ్రీరంగాపూర్ మండల విద్యాధికారి జెడ్పిహెచ్ఎస్ రంగాపూర్ ప్రధానో పాధ్యాయులు ఎస్ జయ రాములు పాఠశాలలోని మహిళా ఉపా ధ్యాయ మణులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి ,రాంప్రసాద్, ఎంఎస్ విజయకుమార్ ,నాగన్న ,మల్లికార్జున్, వరలక్ష్మి ,ఇందిరా ,పర్వీన్ సుల్తానా, దేవా తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల చివరి రోజు వరకు...

ఓటర్ల నమోదు

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

నవతెలంగాణ- వనపర్తి



ఏప్రిల్, 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కానున్న యువత నామినేషన్ వేసే చివరి రోజు వరకు దరఖాస్తు చేసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. కొత్త ఓటర్ల నమోదు, తుది ఓటరు జాబిత అనంతరం వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, ఫారం 6,7,8 ల పరిష్కారం, 1500 అంతకన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్ ల నుండి మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు వంటి అంశాలపై సలహాలు సూచనలు తీసుకోడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు నామినేషన్ వేసే చివరి రోజు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చుని అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం తమవంతుగా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు ఎపిక్ కార్డులు పోస్ట్ ద్వారా పంపించడం జరుగుతుందనీ తెలిపారు. వచ్చిన ఫారం 6,7,8 లను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. తుది ఓటరు జాబిత తర్వాత వచ్చిన ఫిర్యాదులను సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందనీ ఇప్పటీవరకు 79 డబుల్ ఓటర్లను గుర్తించడం జరిగిందన్నారు. వాటిని ఫారం-7 తీసుకొని తొలగించడం జరుగుతుంది. ఒకే పోలింగ్ స్టేషన్ లో 1500 అంతకన్నా ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వాటిని ఆగ్జిలరి పోలింగ్ స్టేషన్ గా మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వీపబగండ్ల, అయ్యవారిపల్లి, మియాపూర్, పాన్ గల్ మండలం నిజామాబాద్, వనపర్తి, చిట్యాల, నాగరాల, గోపాల్ పేట, తాడిపర్తి, పెబ్బేర్ మండలం రామమ్మపేట లలో అగ్జిలరి పోలింగ్ స్టేషన్ ల ఆవశ్యకతను గుర్తించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఏమైనా సలహాలు సూచనలు ఉంటే చెప్పాల్సిందిగ కోరారు. ఎపిక్ కార్డులు సకాలంలో ఓటర్లకు అందేటట్లు చూడాలని ప్రజాప్రతినిధులు కలెక్టర్ ను కోరారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ వెనాచారీ, టిడిపి కే. శంకర్, సీపీఐ(ఎం) మహమ్మద్ జబ్బార్, బి.ఆర్.ఎస్ సయ్యద్ జమిల్, సీపీఐ రమేష్,బిజెపి నుండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాటలకే తప్పా... ఆచరణలో లేదు

- జూనియర్ అసిస్టెంట్ జె.శాంతి...

నవతెలంగాణ - మదనాపురం

మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు మాటలకే పరిమితం అవుతున్నాయి తప్పా ఆచరణలో లేదు.33శాతం రిజర్వేషన్లు అమలు కాకపోవడమే ఇప్పటికీ నిదర్శనం. అత్యాచారాలు ,హింస, వరకట్న వేధింపులు ప్రతిరోజు జరుగు తున్నాయి. సమాన హక్కులు కల్పించడంలో పూర్తిగా వివక్షత చూపిస్తున్నాయి.ఆడ వాళ్లకు భద్రత కల్పిస్తూ పురుషులతో సమానంగా అన్ని సమాన హక్కులు ప్రభుత్వాలు కల్పించాలి.నూతన ఆర్థిక విధానాలు వచ్చిన తరువాత మహిళల పరిస్తితి మరీ హీనంగా దిగ జారి పోతుంది.మానవ మనుగడకు జీవంలా నిలుస్తున్న మహిళలకు ప్రభుత్వాలు అన్ని రంగాల్లో సమాన స్థాయి ఫలాలు కురిపించాలి.

మహబూబ్‌నగర్‌కు తరలిన సిపిఐ నేతలు

నవతెలంగాణ -ఆత్మకూరు

మహబూబ్‌నగర్ అల్మాస్ ఫంక్షన్ హాల్ జరిగే మహబూబ్నగర్ పార్లమెంట్ సిపిఐ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి అమరచింత మండలం కొంకలోని పల్లి నుంచి నేతలు కార్యకర్తలు ఆటోలో తరలి వెళ్లారు. ఆటోను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్, కుతుబ్ జెండా ఊపి ప్రారంభించారు. మల్లేష్, కుతుబ్ ,కృష్ణయ్య, అంజి, వెంకటేష్ మహేష్ రాజప్ప సాయిలు వరలక్ష్మి, లక్ష్మమ్మ, మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎందరో మహిళల త్యాగమే మహిళా దినోత్సవం





వనపర్తి : ఎందరో మహిళల త్యాగ ఫలితమే మహిళా దినోత్సవ వేడుకలు నేడు జరుపుకుంటున్నామని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు శారద, నారాయణమ్మ కవిత అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ భవన్ లో సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టాంజనేయులు, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐ టి యు అనుబంధం) జిల్లా అధ్యక్షులు జి .శారద, జిల్లా కార్యదర్శి నారాయణమ్మ జిల్లా ఉపాధ్యక్షులు బి. కవిత, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ. బుచ్చమ్మ జిల్లా కార్యదర్శి కే సునీత లు ప్రసంగించారు. పారిశ్రామిక విప్లవం తర్వాత యంత్రాలు వచ్చాయన్నారు. యంత్రాలతో పోటీపడి కార్మికులు పనిచేయాల్సి వచ్చిందన్నారు.ఈ సభలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు భాగ్యలక్ష్మి ,శారద, భాగ్యమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు భాగ్యమ్మ కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు సువర్ణ, అరుణ, గిరిజన హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు :పట్టణంలో గురువారం మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 న ఉన్నప్పటికీ సెలవు సందర్భంగా గురువారం న్యాయశాఖ వారి ఆధ్వర్యంలో మహిళలకు అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా మహిళలకుచట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్ శిరీష ,న్యాయవాదులు తిప్పారెడ్డి , అడ్వకేట్ జీకే రాములు , డి అశోక్ కుమార్ ,అడ్వకేట్ నారాయణ గౌడ్ ,అడ్వకేట్ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, కమిషనర్ నాగరాజు, న్యాయవాదులు ముక్తేశ్వర్, వినోద్ ,ఎస్సై నరేందర్, లోక్ అదాలత్ సిబ్బంది రూప ,రాణి, విద్యావతి, మహిళా సంఘాల ఆర్పీలు మరియు వివిధ మహిళా సంఘ నాయకులు, మహిళలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మదనాపురం : చట్టసభలతోపాటు విద్యా, ఉద్యోగాల్లో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, సమాన హక్కులను కల్పించి ముందు భాగంలో ప్రభుత్వాలు నడిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ తెలిపారు. గురువారం మదనపురం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయా గ్రామాల మహిళలకు శాలువలతో సన్మానం చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మహిళలు వెంకటేశ్వరమ్మ, అనసూయ, జిలేఖబేగం, గంగా, గౌరీ ,శారద, యశోద, సుజాత, మౌలాన్ బి, భాగ్యరాణి, నాగమణి ,మాధవి, సుహాసిని ,సలీమాబి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాడు కలెక్టర్ కార్యాలయంలో మహిళా శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు మహిళా దినోత్సవ వేడుకల కు వచ్చిన అందరూ ఓటర్ ప్రతిజ్ఞ చేశారు భేటీ బచావో బేటి పడావో అని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ , డిఆర్డిఓ ఉమాదేవి సిడబ్ల్యుసి చైర్పర్సన్ అలివేలమ్మ శ్రీ నోడల్ ఆఫీసర్ డిప్యూటీ సి ఓ రామ మహేశ్వర్ రెడ్డి , మహిళా సమైక్య అధ్యక్షురాలు భాగ్యమ్మ మహిళా సంఘాలు, సిడిపిఓలు సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు అన్ని శాఖల మహిళ ఉద్యోగులు ఉపాల్గొన్నారు.

దేవుడి భూములను కాపాడుకుందాం

-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి

నవ తెలంగాణ- పెబ్బేరు



దేవుడి భూములను కాపాడుకుంటామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు పట్టణంలోని చెలిమిళ్లకు చెందిన టీచర్ దొడ్ల దయానంద్ తండ్రి దొడ్ల పెద్ద శ్రీనివాసులు దశదిన కర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. మృతుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో వారంతపు సంత స్థలం వివాదానికి సంబందించిన అంశలపై చర్చించారు. దేవుడి భూములు దేవుడికే చెందాలన్నారు. దేవుడి మన్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సంత స్థలం విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సంత స్థలాన్ని కాపాడేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. దేవదాయక శాఖ మంత్రి కొండా సురేఖ గారితో సంత స్థలం విషయంపై చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు, నాయకులు కారుపాకుల వెంకట్రాములు, విజయవర్ధన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, పాతపల్లి సర్పంచు రవీందర్ నాయుడు, ఈశ్వర్ రెడ్డి, బుల్లెట్ రాముడు, దేవన్న గౌడ్, టైలర్ రాజు, రాజు గౌడ్, భరత్ కుమార్, గంధం అంజి, వడ్డె అంజి, ఖాసీం, మేఘా రెడ్డి, దయానంద్ ఉన్నారు.

ప్రజా దీవెన సభ విజయవంతం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- వనపర్తి

మహబూబ్ నగర్ జిల్లాలో బుధవారం నిర్వహించిన పాలమూరు ప్రజా దీవెన సభ విజయవంతమైందని, అందుకు సహకరించిన సహకరించిన పాలుపంచుకున్న నాయకులు కార్యకర్తలు జిల్లా ప్రజలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాలమూరు ప్రజా దీవెన సభను జయప్రదం చేసినందుకు వనపర్తి నియోజకవర్గం ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. రేపు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతు గుర్తుపై ఓటు వేసి, వేయించి, కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కోరారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులుఉన్నారు.

ఎంపీ ఎన్నికలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: నిరంజన్‌రెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి



స్థానిక సంస్థలు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచే లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పనిచేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిరంజన్ రెడ్డి ఇంటిదగ్గర గురువారం ఏర్పాటు చేసిన పట్టణ ఎన్నికల సన్నాహక సమావేశం అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి నిరంజన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడే ఏకైక పార్టీ బి.అర్. యస్ అని చెప్పారు. గత ఎన్నికలలో జరిగిన తప్పిదాలను సరిద్దిద్దుకొని రాబోవు స్థానిక సంస్థల ఎం.ఎల్.సి, పార్లమెంట్ ఎన్నికలో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టణ పార్టీ సమావేశములో ప్రజాప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలకు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం విజయవంతం చేసినందుకు నిరంజన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

262 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణీ

నవతెలంగాణ -వనపర్తి

పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్ సేవలు అద్భుతమైనవని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని తిరుమలయగుట్ట వద్దనున్న రేడియంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత అద్దాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జీ. చిన్నారెడ్డి, ఏఐసిసి స్టేట్ కన్వీనర్ డాక్టర్ ఆదిత్య రెడ్డి , పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్, జీ. కౌసల్య ప్రిన్సిపల్ షణ్ముఖిలు ,గద్దె భాస్కం,కొత్తకోట మాజీ ఎంపీపీ జితేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, బి. కృష్ణా, కదిరే రాములు, కిరణ్ కుమార్, జనార్దన్, జానకి కొండన్న, బాబా, దివాకర్, మహదేవన్ గౌడ్, మాజీ ఎంపీపీ కోట్ల రవి, దిలీప్, సహదేవు , గౌస్ , విజయ్ పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకీ విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి ఆదేశానుసారం గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మండల పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 6, 7, 8, 9వ తరగతిలో గురుకులాల్లో మిగిలిపోయిన సీట్ల కోసం ప్రవేశాలకై ప్రభుత్వం నిర్వహిస్తున్న బీఎల్‌వీ సెట్ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఆన్‌లైన్‌లో అప్లై చేసుకొని పరీక్ష హాజరై మంచి ఫలితాలు సాధించి గురుకులాల్లో ప్రవేశం పొందాలని గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురుకుల పాఠశాలలో చదవడం ద్వారా నాణ్యవంతమైన విద్యను అందించడంతోపాటు చక్కటి హాస్టల్ వసతి కూడా ఉచితంగా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, ప్రేమ్‌కుమార్, హుస్సేన్, రాజు, అశోక్‌చారి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓవర్ స్పీడుతో ఇసుక అక్రమ రవాణా

- రోడ్డుపైకి రావాలంటే వణుకుతున్న స్థానికులు



నవతెలంగాణ - ఉప్పునుంతల

మండలం పరిధిలో దుందుభి పరివాహక ప్రాంతంలో పెద్దాపురం, మొల్గర నుంచి ఇసుక రవాణా జోరుగా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. భారీ టిప్పర్, ట్రాక్టర్లు సహాయంతో అచ్చంపేట ఇతర మండలాలకు టన్నులకొద్దీ మండల కేంద్రంలో ఓవర్ స్పీడ్, దుమ్ము ధూళి వాహనాల శబ్దాలతో మోత మోగుతోంది. రోడ్డు ఇరువైపులా ఉన్న ఇండ్లు షాపు యజమానులకు ఇబ్బందులు ఎదుర్కోక తప్పట్లేదు భరించి విసుగెత్తిన మండల కేంద్ర స్థానిక ప్రజలు ఒక్కసారిగా టిప్పర్లను డక్టర్లను కేంద్రంలో రోడ్డుపై అడ్డుకున్నారు. గంట సేపు వాహనాలను నిలిపి ఓవర్ స్పీడ్‌తో వెళ్తున్న వాహనాలను కట్టడి చేసేది ఎవరని సమస్య పరిష్కారమయ్యే వరకు పోవద్దంటూ రోడ్డుపై వాహన డ్రైవర్లను నిలిపివేశారు. పోలీసు సిబ్బందికి ఇసుక వాహనాలు నిలిపివేసినట్లు సమాచారం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని స్థానిక ప్రజలకు పోలీసులు హామీ ఇవ్వడంతో పోలీసుల మాటకు కట్టుబడి ఉంటామని అడ్డుకున్న స్థానికులు పక్కకు జరిగారు. ఇసుక రవాణా వాహనాలు నెమ్మదిగా వెళ్తూ కాస్త దూరంగా వెళ్ళగానే మళ్లీ రైరైయని ఊపందుకున్నాయి.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు : ఎస్సై

నవతెలంగాణ- తాడూర్



మద్యం సేవించి వాహనాలు నడపరాదని తాడూరు ఎస్సై మహేష్ అన్నారు. గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా 4 కేసులు నమోదు అయ్యావని తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని, అందుకు మద్యం సేవించి వాహనాలు నడపడంతో అనేక ప్రమాదాలు జరిగి మీ కుటుంబాలకు దూరం కావాల్సి వస్తుందని కుటుంబాలతో సంతోషంగా ఉండాలంటే మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులను కోరారు. అదేవిధంగా హెల్మెంటు తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు.

బీసీ జనాభాకు సముచిత స్థానం కల్పించాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం

ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్



కందనూలు : తెలంగాణ రాష్ట్రంలో 56 కలిగిన బీసీ జనాభాకు సముచిత స్థానం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ అన్నారు. జిల్లా కేంద్రంలో బీసీ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 56శాతం బీసీ జనాభా కలిగి ఉన్నామని, జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాల్సి ఉండగా స్థానిక సమస్యల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో కేవలం 24 సీట్లు మాత్రమే బీసీలకు అవకాశం కల్పించారన్నారు. ప్రస్తుతం జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో 14 సీట్లు గెలుచుటకు మార్గం సుగమవుతుందన్నారు. సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, సదుర్ల తిరుపతయ్య, పబ్బతి శ్రీనివాసులు, నిరంజన్ యాదవ్, కొత్ర శ్రీనివాసులు, విష్ణు, కాళ్ళ చైతన్య, శ్రీకాంత్, బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు దక్షిణ కాశీ ముస్తాబు..

నవతెలంగాణ-వెల్దండ



దక్షిణ కాశీగా పేరు ప్రసిద్ధి చెందిన గుండాల అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లతో ఆలయం ముస్తాబయింది. శివరాత్రి పర్వదినంతో ప్రారంభమై ఈనెల 21 వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి. ఆలయ కమిటీ, అధికారుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో సుందరంగా అలంకరించారు. ఉత్సవాలలకు ఆలయానికి వచ్చే భక్తుల కోసం మౌలిక వసతులు కల్పించేందుకు ఆలయ కమిటీ కృషి చేస్తుందన్నారు.

గుప్త గుండాలు పేరు ప్రసిద్ధి..

11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. ఇక్కడ ఉన్న భూగర్భ గుండాల ఆధారంగా లింగేశ్వర స్వామి ఆలయం నిర్మించినట్టు పూర్వీకులు చెబుతుంటారు. కాశీలో బెత్తం వేస్తే ఇక్కడ తేలుతుందని.. దక్షిణ కాశీ గుండాలలో బెత్తం వేస్తే కాశీలో తేలుతుందని ఇక్కడ ప్రజల నమ్మకం. అంబా రామలింగేశ్వరులతో పాటు ఇక్కడ వీరభద్ర స్వామి, ఆంజనేయస్వామి, వినాయకుడు, నవగ్రహ విగ్రహాలు ఉన్నాయి.

బ్రహ్మోత్సవాలు..

శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం రాత్రి 8గంటలకు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. 12న పుష్ప రథోత్సవం(చిన్నతేరు), 14న పెద్ద రథోత్సవం(పెద్దతేరు), 21న అమ్మవారికి వడి బియ్యం, మహా నివేదన, పల్లకిసేవ, పండిత సన్మానంతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి ప్రసాద్ తెలిపారు.

అన్నదాన కార్యక్రమం..

మహాశివరాత్రిని పురస్కరించుకొని గుండాల అంబా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యార్థం మండల పరిధిలోని బొల్లంపల్లికి చెందిన జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో నాలుగేళ్లుగా నిత్య అన్నదాన సత్రం కొనసాగుతుంది. ఉత్సవాలకు వచ్చే భక్తులకు మధ్యాహ్నం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి : అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-తాడూర్



క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని అడిషనల్ కలెక్టర్ దీపక్ కుమార్ అన్నారు. తాడూరు మండల పరిధిలోని యాదిరెడ్డిపల్లి యూపీఎస్ పాఠశాల లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గౌతమ్, జిల్లా విద్యాధికారిగా ఎండి.ఫయాజ్, మండల విద్యాశాఖ అధికారిగా రాము, జీహెచ్‌ఎంగా రామకృష్ణ వీరితోపాటు 33మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.అర్జున్, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, కాంప్లెక్స్ అచ్చం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు విష్ణుమూర్తి, తేజశ్రీ, రాధిక, శైలజ, మానసవీణ, ఆసియా, సుల్తాన్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

యువ ఓటర్లను ప్రోత్సహించడానికి స్వీప్ కార్యక్రమాలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



నవతెలంగాణ-కందనూలు

యువ ఓటర్లను ప్రోత్సహించడానికి, తద్వారా రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 100శాతం ఓటింగ్ సాధించడానికి భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్, ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) కార్యకలాపాలను విరివిగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్రస్థాయి స్వీప్ నోడల్ అధికారి భవాని శంకర్‌తో కలిసి స్వీప్ కార్యక్రమాలపై జిల్లాస్థాయి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ ఓటరు జాబితా రూపొందించామని, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని మెడికల్, ఇంజినీరింగ్, డిగ్రీ, తదితర కళాశాలల్లో 18 ఏండ్లు నిండిన విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించి వారిని ఓటరుగా నమోదు చేసుకునేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జిల్లాలో స్వీప్‌లో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, ఇప్పటికే ఉన్న ఎపిక్ కార్డు ధృవీకరణ, దిద్దుబాటు, ఓటు ప్రాముఖ్యతపై ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ వారికి అవగాహన కల్పించామన్నారు. జిల్లాలో స్వీప్‌లో భాగంగా మార్నింగ్ వాకర్స్ పార్కులలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో నివాస సంక్షేమ సంఘాలకు, కాలనీలలో, బస్టాండ్లు, మాల్స్, థియేటర్, జనసమూహం ఉన్న ప్రదేశాలలో కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది : కలెక్టర్



ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో మహిళా ఓటర్ల శాతం మరింత పెరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల మైదానంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఓటర్ల చైతన్య కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రంగోళి, ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 84శాతం ఓట్లు పోలయ్యే లక్ష్యాన్ని కలెక్టర్ నిర్దేశించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఓటింగ్ ప్రక్రియకు జిల్లా యంత్రాంగం అన్ని పటిష్ఠ చర్యలు తీసుకుంటుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 83శాతం పోలింగ్ నమోదై రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని, అయితే గత పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం 62శాతానికి దాటలేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 83శాతానికి చేరుకునేలా కృషి చేయాలని మహిళా సంఘాలకు పిలుపునిచ్చారు. స్పష్టమైన పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేశామన్నారు. 18ఏళ్ల దాటిన యువత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరు గా దరఖాస్తు చేసుకొని నమోదు కావాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన ముగ్గురికి బహుమతులను కలెక్టర్ ప్రధానం చేశారు. శ్వేతకు మొదటి బహుమతి, రేవతి రెండో బహుమతి, సల్మా మూడో బహుమతులను గెలుచుకున్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రస్థాయి స్వీప్ నోడల్ అధికారి భవాని శంకర్, జిల్లాస్థాయి స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేసు, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, మున్సిపల్ కమిషనర్ నరేష్, మెప్మా మేనేజర్ శ్వేత, డీపీఎం అరుణదేవి, మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

మహిళ అక్షరాస్యత శాతాన్ని పెంపొందించాలి

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్
- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో మహిళల అక్షరాస్యత శాతాన్ని పెంపొందించాలని, అందుకు అనుగుణంగా మహిళా సంఘాల సభ్యులు కృషి చేయాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలను గౌరవించే వ్యవస్థలు, సంస్థలు పురోభివృద్ధి చెందుతాయన్నారు. జిల్లాలో మహిళా అక్షరస్యత తక్కువగా ఉందని, అది రాష్ట్రస్థాయిలో చివరి నుండి రెండో స్థానంలో ఉందని, మహిళా అక్షరాస్యత శాతాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలన్నారు. జిల్లాలోని మహిళా సంఘాల లోని నిరక్షరాస్యత మహిళలను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యతను మహిళా సంఘాల సభ్యులు తీసుకోవాలన్నారు. అక్షరాస్యతతోనే మహిళలు ఆర్థికంగా సంపూర్ణంగా ఎదగలుగుతారని అందుకు అనుగుణంగానే ప్రతి నిరక్షరాస్యత మహిళను కనీసం చదవడం, రాయడం నేర్పించాలన్నారు. రానున్న వేసవిలో పాఠశాలల విద్యార్థులచే నిరక్షరాస్యతులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే చదువు కీలకమన్నారు. అన్ని రంగాల్లో మహిళలు మరింత పురోగతి సాధించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీడీపీఓలను కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, సఖి కో-ఆర్డినేటర్ సునీత, డీహెచ్‌డబ్ల్యు కో-ఆర్డినేటర్ శ్వేత, సీడీపీఓలు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.



జిల్లా కోర్టు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం నాగర్‌కర్నూల్ డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, ప్రిన్సిపల్



డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి డి.రాజేష్ బాబు మాట్లాడుతూ.. మహిళ అనేక రూపాలుగా సమాజానికి సేవనందిస్తూ సమాజ హితం కొరకు నిరంతరం శ్రమిస్తుందని అలాంటి మహిళా మనులు అందరికీ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వారి సేవలను కొనియాడుతు శుభాకాంక్షలు తెలిపారు. మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను, కోర్టు మహిళా సిబ్బందిని న్యాయమూర్తులు శాలువా మెమెంటోలతో సత్కరించారు. ఈ సమావేశంలో డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ సబితా, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మమత, ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రఘునాథరావు, సెక్రటరీ పర్వత్ రెడ్డి, న్యాయవాదులు, డాక్టర్లు, అధ్యాపకులు, పోలీస్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాంలో గురువారం హమాలీలు ఘనంగా మహిళ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం. మహిళ ఉద్యోగస్తులను పూలమాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై బాలేశ్వరి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. మహిళలను తమ ఇండ్లలో ఏ విధంగా అయితే గౌరవిస్తారో బయట కూడా మహిళలను అదే విధంగా గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ విజయలక్ష్మి ఎక్సైజ్ ఎస్సై బాలీఈశ్వరి మహిళ ఎక్సైజ్ కానిస్టేబుళ్ల ప్రశాంతి భీమమ్మ ఏఎస్ఓ మధు కానిస్టేబుల్ బాలయ్య ఆశీర్వాదం సిబ్బంది ఇలియాస్ వేణు హమాలీలు కిరణ్ రవి నాగయ్య వెంకటయ్య పెద్దిరెడ్డి శేఖర్ కృష్ణ సాయిలు రావినాయక్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు చెల్లిస్తే లెప్రసీ సర్వే కొనసాగిస్తాం

- ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ- కందనూలు

ఆశ వర్కర్లు గతంలో నిర్వహించిన లెప్రసీ సర్వేకు డబ్బులు చెల్లించకపోగా మళ్లీ లెప్రసీ సర్వే కొనసాగించాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడం సరైన నిర్ణయం కాదని, చేసిన పనికి వెంటనే డబ్బులు చెల్లించాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తూ పెద్ద ముద్దునూరు మెడికల్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వపరంగా వైద్య రంగంలో కానీ, మరి ఇతర కార్యక్రమంలో గానీ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్నికల నిర్వహణలో లెప్రసీ సర్వేలో ప్రతి దాంట్లో ఆశ వర్కర్ల సేవలు వినియోగించుకుంటూ వారికి డబ్బులు చెల్లించకుండా పని చేయించుకోవడం అధికారులకు తగదన్నారు. ఈ నిర్ణయం సరైన చర్య కాదని చేసిన పనికి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో రెండు దఫాలుగా లెప్రసీ సర్వే ఆశా కార్యకర్తలు, వాలంటరీ ఇద్దరు కలిసి 14రోజులు సర్వే నిర్వహిస్తే అప్పుడు నిర్వహించిన రెండు సర్వేలకు డబ్బులు చెల్లించకపోగా ఒక్కొక్క ఆశా కార్యకర్తకు రూ.2,100 రావాల్సి ఉన్న మళ్లీ సర్వే చేయమనడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వ ప్రతి పథకానికి నిధులు కేటాయిస్తుంటే ఆ నిధులు క్షేత్రస్థాయిలో పనిచేసిన వారికి మాత్రం ఇవ్వకుండా మొండి చేయి చూపిస్తున్నారని వారు మండిపడ్డారు. గతంలో కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసి పేద ప్రజల ప్రాణాలు కాపాడిన ఆశా కార్యకర్తలకు గతంలో కంటి వెలుగు అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వం మాత్రం ఆశా కార్యకర్తలను గుర్తించడం లేదన్నారు. 16 నెలల రిస్క్ అలవెన్స్ ఇవ్వకుండా ప్రతినెల వేతనాలు మొదటి తేదీన చెల్లించకుండా 15 రోజులకు ఒకసారి చెల్లిస్తున్నారని పని చేస్తేనే బిల్లులు చేస్తామని అనేక రకాల ఇబ్బందుల గురిచేస్తూ పని ఒత్తిడి పెంచుతున్నారని నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆశా వర్కర్లను పర్మినెంట్ చేస్తామని చెప్పిందని ఆ డిమాండ్‌ను వెంటనే అమలు చేయాలని జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. చేసిన పనికి ప్రతిఫలం ఇవ్వకుండా ఆశా కార్యకర్తలను మోసం చేసిందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఇప్పటికైనా గతంలో నిర్వహించిన ప్రతి సర్వేకు డబ్బులు చెల్లించాలని లేకుంటే సర్వే చేయమని అధికారులకు విన్నవించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ శకుంతల, సువర్ణ, చంద్రకళ, శోభ, వరలక్ష్మి, మానస, గౌరమ్మ, లక్ష్మి, నాగలక్ష్మి, వెంకటమ్మ, అలివేల, రేణుక, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.



10న హజ్ శిక్షణా శిబిరం

కందనూలు : జిల్లా కేంద్రంలో ఈనెల 10న రూబీ గార్డెన్‌లో హజ్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ అన్నారు. గురువారం జిల్లా సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోనీ హజ్ యాత్రికులు ఈ శిక్షణా శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నిష్ణాతులైన ఇస్లామిక్ ఆధ్యాత్మిక గురువులు కౌరం పెట్ మదరసా బాధ్యులు, జమా మస్జిద్ ఖతీబ్ తస్లీం అన్సారీ హజ్ యాత్రలో అవలంబించాల్సిన పద్ధతులను వివరిస్తారన్నారు. జిల్లాలో ఎంపికైన హజ్ యాత్రికులు అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్‌కు చెందిన వారు ఉదయం 10గంటలకు శ్రీపురం రోడ్డులో గల రూబీ గార్డెన్‌లో నిర్వహించే శిబిరానికి సకాలంలో హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా హజ్ సొసైటీ బాధ్యులు మహమ్మద్ ఇబ్రహీం, అబ్దుల్ హఖ్, మహమ్మద్ హమీద్, సయ్యద్ తహెర్, సలీం, ఎండి.జహంగీర్, హఫీజ్ మొహమ్మద్ మహబుబ్ అలీ, సుల్తాన్ అలీ, యేజాజ్ నాక్షుంది, ప్రచార కార్యదర్శి నూరుల్ హఖ్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ





నవతెలంగాణ-కోడేరు

మండలంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా రంజిత్, డీఈఓగా భాను, ఎంఈఓగా భానుప్రశాంత్, ప్రిన్సిపాల్‌గా చరణ్‌తేజ్, వైస్ ప్రిన్సిపాల్‌గా హాప్స, ఉపాధ్యాయులుగా, పీఈటీలుగా ఆంజనేయులు, భాను ప్రసాద్, ఎండి.జుబేర్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రఫీ, మేనేజ్మెంట్ సభ్యులు, ఎం.నాగరాజు, ఉపాధ్యాయులు భార్గవి, స్వాతి, స్వప్న మేహరాజ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ డెస్క్ : మండలంలోని విద్యాబాలన్ పాఠశాలలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధ చేశారు. కలెక్టర్‌గా ముజామిల్, హెచ్‌ఎంగా ప్రతిఫ్, డీఈవోగా ప్రజ్వల్, ఉపాధ్యాయులుగా 50 మంది బాధ్యతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గొల్లం ఎల్లయ్య యాదవ్, ప్రధానోపాధ్యాయులు మధు, ఉపాధ్యాయులు రవి, శివ, రాజు, భాగ్యరాణి, అంజలి, శివలీల, ఉమా, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కందనూలు : నాగర్‌కర్నూల్ పట్టణంలో రెయిన్బో స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డ్ కౌన్సిలర్ కల్పనా భాస్కర్ గౌడ్ హాజరై మాట్లాడారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీరంగం సత్యనారాయణ చార్యులు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీరంగం శిరీషరాణి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్



కందనూలు : నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, పెండింగులో ఉన్న 3నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. సుప్రీంకోర్టు కోర్ట్ తీర్పు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. గురువారం జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు సెకండ్ ఏఎన్ఎం ఎన్హెచ్ఎం స్కీమ్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. అనంతరం డీఎంహెచ్ఓ ఇన్చార్జ్ రవికుమార్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సెకండ్ ఏఎన్ఎం సంఘం ఏఐటీయూసీ అనుబంధం జిల్లా అధ్యక్షురాలు ఫర్వీన, సెకండ్ ఏఎన్ఎం జిల్లా నాయకురాలు హిమబిందు, నాయకురాలు పద్మ, భాగ్యమ్మ, పార్వతి, రాజేశ్వరి, షాహిన్, ఇందిరా, సావిత్రి, బుజ్జి, సీత పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ మాదిగలకే కేటాయించాలి

- ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ



కందనూలు : రానున్న ఎంపీ ఎన్నికలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టికెట్ కాంగ్రెస్ పార్టీ మాదిగలకే కేటాయించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జి దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్ మాదిగ డిమాం డ్ చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టికెట్‌ను మాదిగలకు కేటాయించారని వారి లాగానే కాంగ్రెస్ పార్టీ కూడా ఎంపీ టికెట్‌ను అత్యధిక జనాభా కలిగిన మాదిగలకే కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. మాదిగలకు టికెట్ ఇవ్వని పార్టీలను చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైబన్న, జిల్లా అధ్యక్షులు అభి, జోగు శ్రీను, బలనాగులు, నరేష్, జయన్న, రాజు, కృష్ణ, యాదయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

మేరీమాత పాఠశాలకు అరుదైన గౌరవం



పెంట్లవెల్లి : మేరీ మాత పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న బత్తిని శ్రీనిధి అనే అమ్మాయి జనవరి 10న జరిగిన డీసీఎల్ నేషనల్ స్కాలర్షిప్ పరీక్షలో జాతీయస్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించింది. ఈ పాఠశాల నుంచి శ్రీనిధితో పాటు మరో ఐదుగురు విద్యార్థులు నగదు పురస్కారాలు అందుకున్నారు. మార్చి 9న హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో వీరికి అవార్డులు అందజేస్తారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జాబి జోసెఫ్ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి ఘనతను సాధించడం మాకెంతో ఆనంద కరంగా ఉందన్నారు. విద్యార్థులను విద్యారంగంలో ప్రోత్సహించి వారిని ఉన్నత శిఖరాలకు చేరడానికి తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
4
శుక్రవారం | మార్చి 8, 2024 | www.navatelangana.com

ప్రజల ఆర్థిక, జీవనోపాధిస్థితిగతులపై ఇంటింటి సర్వే



నర్వ : ప్రజల ఆర్థిక జీవనోపాధి, స్థితిగతులపై పీయూఎంఎస్‌డబ్ల్యూ డిపార్ట్మెంట్ విద్యార్థులు గురువారం నర్వ మండ లంలోని రాంపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ఇంటింటి సర్వే నిర్వహించి సమస్యలను అడిగి తెలుసు కు న్నారు. బీడీ తయారీ విధానం, కుల వృత్తులు, మేకలు, గేదెలు, గొర్రెల పెంపకంపై ఆరా తీశారు.గ్రామస్తులు అనేక సమ స్యలను విద్యార్థులకు విన్నవించారు. గ్రామంతో పాటు పొలాల్లో పర్యటిస్తూ పామాయిల్ పంటల పెంపకంపై విద్యార్థులు రైతులతో చర్చించారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం, వన నర్సరీ సందర్శన, వర్మీ కంపోస్టు షెడ్డు, డంపింగ్ యార్డును సందర్శించి చెత్త సేకరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ అధినేత ప్రొఫెసర్ డాక్టర్ పర్వతాలు మాధురి , సోషల్ వర్క్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా .. ఓబేదుల్లా కొత్వాల్



మక్తల్ : హైద్రాబాద్‌లో వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో తెలం గాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఓబేదుల్లా కొత్వాల్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఓబేదుల్లా కొత్వాల్‌కి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ప్రముఖ న్యాయాది వెంకటేష్, హృదయ పూర్వక శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మైనార్టీ నాయకులు నూరొద్దీన్ , సాదిక్ , మైనొద్దీన్ (లాలా) తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను పరిశీలించిన కలెక్టర్లు , ఎస్పీలు



నారాయణపేటటౌన్ : రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్, కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ జిల్లా కలెక్టర్ డా.బి.సుశీల, జిల్లా ఎస్పీ జి. సంగీత లతో కలిసి సంయుక్తంగా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను, వాటికి అనువైన స్థలాలను పరిశీలించారు. నారాయణపేట కలెక్టర్, ఎస్పీ లు నారాయణపేట మండలంలోని ఎక్లాస్ పూర్ చెక్ పోస్టు, కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ జిల్లా నుంచి గుర్మిట్ కల్ మీదుగా ఎక్లాస్ పూర్ చెక్ పోస్టు కు వచ్చిన యాదగిరి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి నారాయణపేట కలెక్టర్, ఎస్పీలు అక్కడి చెక్ పోస్టుతో పాటు ఎర్ర గుట్ట చెక్ పోస్టును పరిశీలించారు. అనంతరం నారాయణపేట మండలంలోని జిలాల్ పూర్ చెక్ పోస్టును, అక్కడి నుంచి కర్ణాటక రాష్ట్రంలో కడే చూర్, అదే సరి హద్దులో ఉన్న చెక్ పోస్ట్ ల స్థలాలను పరిశీలించారు. ఆ తర్వాత నారాయణ పేట జిల్లా పరిధిలోని చేగుంట, ఉజ్జెల్లి, కృష్ణ బ్రిడ్జి, పరిశీలించి త్వరలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. లోక్ సభ ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, మద్యం, బంగారం, ఇతర విలువైన వస్తువుల రవాణా జరగకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పగడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్లు, ఎస్పీ లు ఇరు రాష్ట్రాల పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. అలాగే చెక్ పోస్ట్ ల దగ్గర పోలీస్ తో పాటు ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉండి విస్తృతంగా తనిఖీలు చేయాలని చెప్పారు. చెక్ పోస్ట్ లలో ఉండే అధికారులు, సిబ్బందికి తగిన వసతి, సౌకర్యాలు కల్పించాలని అక్కడి అధికారులకు సూచించారు. చెక్ పోస్టల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తనిఖీలు నిర్వహించే సమయంలో సీ సీ కెమెరాల ద్వారా రికార్డ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్వరలో ఇరు రాష్ట్రాల పరిధిలోని సరిహద్దుల్లో తమ తమ చెక్ పోస్టలను పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇరు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో చెక్ పోస్టు లలో విధులు నిర్వహించాలని కలెక్టర్లు, ఎస్పీలు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డీ.ఎస్.పీ.నల్లపు లింగయ్య, యాద్గిరి డీ.ఎస్.పీ అరుణ్ కుమార్ కౌర్, సీఐ లు రామ్ లాల్, భగవంత్ రెడ్డి, చంద్ర శేఖర్, ఎస్.ఐ.లు వెంకటేశ్వర్లు, నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి, నారాయణపేట, మాగనూరు తహాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

జామియా మసీద్ ప్రారంభం



మక్తల్ : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం జక్లెర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన జమియా మసీదును గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల భవనం నిర్మించాలని వినతి

మక్తల్ : మక్తల్ డిగ్రీ కళాశాలకు కొత్త భవనంతో పటు ఆత్మకూరు డిగ్రీ కళాశాలకు అదనపు గదులు నిర్మించి సాధారణ వృత్తి కోర్సులు ప్రారంభించి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చదువుకు దూరంగా ఉన్న విద్యార్థులకు ఉచిత డిగ్రీ విద్య అందించాలని ఎమ్మెల్యే భార్యకి వినతి పత్రం అందజేశారు. ఆత్మకూరు, అమరచింత, నార్వే , మాగనూర్, కృష్ణ, మక్తల్ , ఉట్కూర్ మండలంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని వేల మందిలలో డిగ్రీ పూర్తి చేయక రోడ్డున పడ్డ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఇటీవల ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర సర్వే ఆధారంగా ఎస్ఎఫ్ఐ దృష్టికి వచ్చింది అని, అలాగే కార్పొరేట్ పాఠశాల వీటి పైన చర్యలు తీసుకోని వెనకబడిన మన మక్తల్ నియోజక వర్గాన్ని విద్య, వైద్య పరంగా ఎక్కువ ప్రాధాన్యతో మన అధికార పాలక వర్గం నడిచే టట్లు చర్యలు తీసుకోవాలని కే ఎం మహేందర్ , ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కే రాఘవా , డబ్ల్యూఎస్ పీ జిల్లా సహాయ కార్యదర్శి,ఏ రమేష్, మండల కార్యదర్శి కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- పీఆర్‌టీయూ రాష్ట్ర బాధ్యులు విదుర్‌కుమార్



మక్తల్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర బాధ్యులు విదుర్ కుమార్ ఆకాంక్షించారు. గురువారం మార్చి8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పుర స్కరిం చుకొని మక్తల్ పట్టణం లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో, ఇంటర్మీడి ియట్ పరీక్షల నిర్వహణ చేపడుతున్న డిపార్ట్మెంటల్ ఆఫీసర్ రేణుక దేవిని మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ చేపడుతున్న చీఫ్ సూపరిడెంట్ బాలచందర్ సమక్షంలో మక్తల్ మండల పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ంగా రాష్ట్ర బాధ్యులు విదుర్ కుమార్ మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలని, మన సంస్కృతిలో శక్తి స్వరూపిణిగా భావించడం సాంప్ర దాయ మని, మహిళలు కుటుంబ సంరక్షణ మొదలు దేశ నిర్మాణం వరకు చాలా దృఢంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్వేత, న్యాన్సీ, ఉపాధ్యాయులు నీలి శ్రీనివాస్, మారుతి, అబ్దుల్ రహీం, మురళి ప్రసాద్, లతోపాటు కళాశాల సభార్డినేటర్లు అస్మా, హసీనా పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నర్వ : మండల కేంద్రంలోని నర్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది విద్యార్థులు పాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా నిఖిత, డీఈవోగా నవీన, ఎం ఈఓగా లక్ష్మీ, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులుగా రిహాన, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా జ్యోతిలు వ్యవహరించారు. విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలను, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రసాద్ స్కీం భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర దేవాలయలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాద్ స్కీం భవనాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ పేర్కొన్నారు. గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీనగర్ నుంచి వర్చువల్‌గా 'స్వదేశీ దర్శన్'లో భాగంగా ప్రసాద్ స్కీం భవనాన్ని ప్రారంబించి జాతికి అంకితం చేశారు. గద్వాల ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్‌లో కేంద్ర పర్యాటక శాఖ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ బీ.ఎం సంతోష్ , అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభ దృశ్యాన్ని ఎల్.ఈ.డీ స్క్రీన్ ద్వారా వీక్షించారు. దేశంలో రూ. 6400 కోట్లతో 53 ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్లో పర్యాటక అభివృద్ధిలో భాగంగా ప్రసాద్ స్కీం భవన నిర్మాణానికి రూ.38 కోట్లు నిధులతో భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు ఉద్దేశించిన ప్రసాద్ పథకం దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తూ టెంపుల్ టూరిజంను పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. మూడు ఎకరాల స్థలంలో భక్తుల కోసం అన్నదాన సత్రం, అధునాతన వంటగది, ఓపెన్ ఎయిర్ థియేటర్, వసతి భవనం, స్నానాల గదులు,





దేవాలయం నుండి పర్యాటకుల వసతి భవనం వరకు సీసీ రోడ్డు, కార్‌పార్కింగ్ ఇలాంటి ఎన్నో సౌకర్యాలను దేవాలయానికి వచ్చే భక్తుల కోసం అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 90 శాతం పనులు పూర్తయినవని, మిగతా పని 10 శాతం పనులు పురోగతిలో ఉన్నాయని, వీటిని త్వరగతిన పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ వీరభద్రప్ప, జోగులాంబ ఆలయ ఈఓ పురేందర్, కేంద్ర టూరిజం అధికారి ప్రవీణ్ కుమార్, చీఫ్ ఇంజనీర్ వెంకటరమణ, జిల్లా అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ..

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా జిల్లా అధికారులతో కలిస కలెక్టర్ బీ.ఎం సంతోష్ మహిళలతో కేక్ కట్ చేయించారు. జిల్లా కలెక్టర్ అధికారులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి వారికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, వారి హక్కులపై మహిళలకు అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహన్, ముసిని వెంకటేశ్వర్లు, జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రసాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్



నారాయణపేటటౌన్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు వినియో గించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బల గాలచే ఫ్లగ్ మార్చ్ నిర్వహించినట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలచే ఎస్పీ కార్యాలయం నుంచి ప్రారంభమై వీర సావర్కర్ చౌరస్తా, గణేష్ మార్గ్, మెయిన్ చౌక్ నుంచి సత్యనారాయణ చౌరస్తా, న్యూ బస్టాండ్, సీనియర్ సిటిజన్ పార్క్ మీదుగా ఎస్పీ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య, ఇన్స్పెక్టర్ కేసరి సింగ్, ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసులు కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో బీఎస్పీ పొత్తు

- జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



మక్తల్ : బీ.ఎస్.పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి నిర్ణయం మేరకే బీఆర్ఎస్ పార్టీతో బీఎస్పీ పొత్తు కుదుర్చుకున్నదని బీ. బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం మక్తల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఎస్పీ ఎప్పుడూ బహుజనుల పక్షమే ఉంటుందన్నారు. బీఎస్పీని పూర్తిగా భూ స్థాపితం చేయాలని కాంగ్రెస్, బీజేపీ కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని విమర్శించే అర్హత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. అర్.ఎస్.ఎస్, భావజాలం కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నరేంద్ర మోడీ డైరెక్షన్లో పని చేస్తున్నాడని, అందుకు నిదర్శనమే రంగారెడ్డి జిల్లా జన్వాడలో ప్రార్థనా మందిరాలపై దాడుల ఘటనపై స్పందించకపోవడమే అన్నారు. బీఎస్పీపై కాంగ్రెస్ నాయకుల చిల్లర ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. బీఎస్పీ పోరాటం ఎన్నటికీ బహుజన ప్రజల భవిష్యత్, వారి ప్రయోజనాల కోసమేనని అన్నారు. , బీఎస్పీ, బీ.ఆర్.ఎస్ పొత్తును ప్రజలు స్వాగతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్ర శేఖర్, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి, అసెంబ్లీ ఇన్‌చార్జీ పాలెం వెంకటయ్య, బీఎస్పీ నాయకులు అశోక్, మక్తల్ మండల అధ్యక్షులు పరుశరాం తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చూయించిన మార్గంలో నడవాలి

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



ధరూర్: అంబేద్కర్ చూయించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్లభిడ్ సుధాకర్‌లు అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా, దరూర్ మండలం, గార్లపాడు గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మార్లభిడ్ సుధాకర్ అధ్వర్యంలో అంబేద్కర్ జ్ఞాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ హాజరై మాట్లాడుతూ దళితులు ఓటు విలువను తెలుసుకోవడం లేదనీ అందుకే సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా వెనకబడి పోతున్నారని అన్నారు. అంబేద్కర్ ఓటు అనే ఆయుధం ఇచ్చి ఆ ఓటు తో మన బతుకులను మార్చుకునే అవకాశం కల్పించారని అన్నారు. అంబేద్కర్ లేకుంటే మన జీవితం ఉండేది కాదని ,ఆయన చూపిన దారిలో మనం పోవడం లేదు కాబట్టే మనం ఆర్థికంగా, రాజకీయంగా ,సామాజికంగా వెనకబడి పోతున్నామని అన్నారు.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రతి ఒక్కరూ సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. దళితవాడను ప్రత్యేక గ్రామపంచాయతీలు చేస్తే 10 ఏళ్లలో దళితులు అభివృద్ధి చెందుతారన్నారు.విద్యా, ఉద్యోగ, రాజకీయ ప్రయోజనాలు కూడా పోయే ప్రమాదం ఉందని, ఐక్యంగా ఉండి హక్కు లను కాపా డుకోవాలన్నారు. హక్కుల కోసం పోరాడాలన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం ఇంట్లో పెట్టుకోని చదవాలన్నారు. మన బిడ్డలను ఉన్నత చదువులు చదివించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆల్ ఇండియా అంబే ద్కర్ యువజన సంఘం గార్లపాడు గ్రామ కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా శ్రీనివాసులు , ఉపాధ్యక్షులుగా రాజు,ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీను, కోశాదికారిగా జె.జంగిలన్న , కార్యదర్శులుగా జనార్ధన్ ,శివరాజు , చిన్న అంజనేయులు, సో షల్ మీడియా ఇన్‌చార్జిగారాజు , కార్యవర్గ సభ్యులుగా ఆనంద్, నాగరాజు, అనిల్ , రమేష్, ప్రవీణ్, జాన్, రాములు, హన్మంతు, జే వెంక టేష్, రంగస్వామి, ఇమ్మానుయేలు, రంగస్వామి. మిన లన్న, గోవిందు, రాముడు, దేవరాజు,భాస్కర్, ధర్మన్న. చిన్న అంజ నప్ప, జంగిలన్న . ఎసన్న! ముృతు, బీ.రాజు. అంజి, రాజులన్న, జంబన్న, ఖాజాలు ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి : ఎస్ఐ



ఊట్కూర్ : శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ఇందుకు మండల ప్రజల సహకారం అవసరమని నూతన ఎస్ఐ బీ శ్రీనివాసులు అన్నారు. గురువారం ఉట్కూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓ గా ఎస్ఐ బీ శ్రీనివాసులు పదవీ బాధ్యతలు చేపట్టారు . ఈ సందర్భంగా నూతన ఎస్ఐ బీ. శ్రీనివాసులు మాట్లాడుతూ మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి, భద్రతల పరిరక్షించడానికి కృషి చేస్తానన్నారు. మండల ప్రజల సహకారం అవసరమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇంతకుముందు ఉట్కూర్ ఎస్సైగా ఉన్న గోకరి మహబూబ్ న గర్ జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ 2 గా బదిలీ అయ్యారు.

దరఖాస్తుల ఆహ్వానం

జోగులాంబ గద్వాల : జోగుళాంబ గద్వాల జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద ఎస్సీ విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుటకు దరఖాస్తు చేసుకోవాలసినదిగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. శ్వేతా ప్రియదర్శిని గురువారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద ఎస్సీ విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుటకు ఆర్థిక సహాయం అందించుటకు TOFEL/ GRE/GMAT/IELTS నందు ఉత్తీర్ణత సాదించిన వారు యూ.కె., యూ.ఎస్. ఏ, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్, ఫ్రాన్స్, నూజిలాండ్, సింగపూర్ దేశాలలో పేరొందిన విశ్వ విద్యాలయలలో చదువుటకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు http:// www.epass. cgg.gov.in సైటు నందు తేదీ : 31.03.2024లోపల సంబందిత ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

గట్టు : మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని డీ ఈ సీ కన్వీనర్ హృదయ రాజ్ పద్మావతి గురువారం తనిఖీ చేశారు. మ్యాథ్స్ సెకండ్ పేపర్ బి హిస్టరీ ఒకేషనల్ మైక్రో బయాలజీ పరీక్షకు 311గాను 310 మంది విద్యార్థులు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ పీ. శశిధర్ రెడ్డి , డిపార్ట్మెంట్ ఆఫీసర్ కృష్ణ వర్ధన్ తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

నారాయణపేట టౌన్ : నారాయణపేట మండలం బండగొండ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ప్లేట్లను పంపిణీ చేశారు. హిందీ భాషోపాధ్యాయులుగా పనిచేస్తున్న సుదర్శన్‌తన 25 వ వివాహ వార్షికోత్సవం (సిల్వర్ జూబ్లీ) సందర్భంగా తాను పనిచేస్తున్న పాఠశాల లో సహృదయంతో కుటుంబ సభ్యులతో కలిసి 170 మంది విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంకు అవసరమైన స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్‌నాయక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సుదర్శన్‌ను గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

బాధ్యతల స్వీకరణ

ఉండవల్లి : గ్రామాలకు కొత్త పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్టుండి ఉన్నతాధికారులు అకస్మాత్కంగా బదిలీల ఆదేశాలు ఇవ్వడంతో. హడావుడిగా బాధ్యతలు చేపట్టే దుస్థితి పంచాయతీ కార్యదర్శులకు ఏర్పడింది. గత ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయడంతో సంతోషంగా ఉన్న సమయంలో అకస్మాత్తంగా బదిలీలు జరగడంతో బాధలో ఉన్న విధుల నిర్వహణలో బాధ్యతగా చేయాల్సి ఉన్నదని పంచాయతీ కార్యదర్శులు కొత్త గ్రామాలకు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. శివరాత్రి వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చిన ఉన్నతాధికారులు బాధ్యతలు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడంతో ఎటువంటి సెలవులు లేకపోవడంతో గ్రామాల్లోని నీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పైన ఉన్నది. మండలంలోని మొత్తం 15 గ్రామపంచాయతీలోనూ 14 మంది పంచాయతీ కార్యదర్సులు కొత్తగా బాధ్యతలు నిర్వహణ గురువారం నుంచి ప్రారంభించారూ. మానవపాడు మండలంలో 16 గ్రామపంచాయతీలో నూతన పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు నిర్వహించారు. జోగులమ్మ గద్వాల నుంచి బదిలీపై పాతవారు వెళ్లడంతో కొత్తగా పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరారు.

కనుమరుగవుతున్న ధర్మన్నకుంట చెరువు

- చెరువులో వెలుస్తున్న వెంచర్లు
- పట్టించుకోని ఇరిగేషన్ జిల్లా అధికారులు



మరికల్ : మరికల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారి కుడళ్లలో ఉన్న ధర్మన్న కుంట చెరువు రోజు రోజుకు కనుమరుగవుతుందని మరికల్ గ్రామ ప్రజలు, మరో పక్క చెరువు కిందున్న ఆయకట్టు రైతులు చర్చించు కుంటున్నారు. ఈ చెరువులో కోయిల్ సాగర్ ప్రాజెక్టు ద్వారా తీసిన మట్టిని చెరువులోనుంచి టిప్పర్ల ద్వారా రాత్రి, పగలుగా వేసి చెరువులలో నీళ్లు కనబడకుండా చేశారని గ్రామస్తులు, రైతులు వాపోతున్నారు. ప్రధాన రహ దారికి పక్కనే ఉన్న ధర్మన్న కుంట చెరువు కోట్లాది రూపాయలకు విలువ ఉందని పేర్కొన్నారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వెంచర్లుగా చేసి లోగుట్టుగా అమ్ముకుంటున్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. మరికల్ మండల కేంద్రంలో చెరువులు మాయం చేస్తున్న ఇరిగేషన్ అధికా రులు మాత్రం ఏ ఒక్క రోజు కూడా ధర్మన్న కుంట చెరువును పరిశీలించిన దాఖలాలే లేవని పజలు, రైతులు వాపోతున్నారు. జిల్లాస్థాయి అధికారులు ఇలా వచ్చి అలా వెళ్ళిపోతున్నారే తప్పా చెరువులు మాయమైపోతున్న పట్టించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ధర్మన్న కుంట చెరువులో వేసిన మొరంను తొలగించలని గ్రామ రైతులు, ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా వచ్చే వర్షాకాలానికైనా చెరువులో నీళ్లు నిలిచి ఉండేటట్లు చూడాలని మరికల్ గ్రామ రైతులు, ప్రజలు నారాయణపేట జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.